క్లుప్తంగా

రిటైర్డు టీచర్‌కు సన్మానం



సత్కారం పొందిన అప్పారావు మాస్టారు దంపతులతో కాలనీవాసులు

కాశీబుగ్గ: కాశీబుగ్గ జెడ్పీహెచ్‌ఎస్‌లో తెలుగు ఉపాధ్యాయుడుగా పని చేసి ఉద్యోగ విరమణ చేసిన బీర అప్పారావు దంపతులను మున్సిపాలిటీ 16వవార్డు పరిధిలో ఉన్న టీచర్స్ కాలనీ వాసులు బుధవారం ఘనంగా సత్కరించారు. ఆయన సేవలను కొనియాడారు. ఏపీఎన్‌జీవో అధ్యక్షుడు బోనెల గోపాల్, జాతీయస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ గ్రహిత ఆనపాన మధు బాబు, యూటీఎఫ్ నాయకులు లఖినాన వెంకటాచలం, ప్రధానోపాధ్యాయులు అనంతరావు, ఉపాధ్యాయులు దాసరి శ్రీనివాసరావు, నగిరి లక్ష్మి, హరిబాబు పాల్గొన్నారు.

అమరులకు గుర్తుగా రక్తదానం



రక్తదానం చేస్తున్న యువకుడు

కాశీబుగ్గ: పుల్వామా దాడిలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరులకు నివాళి అర్పిస్తూ 'ఆ నలుగురు ట్రస్ట్'ఆధ్వర్యంలో కాశీబుగ్గలో రక్తదాన శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. 26 మంది యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ చింతాడ సుధీర్ మాట్లాడుతూ.. ఆపత్కాలంలో ఉంటున్న వారికి సకాలంలో రక్తం అందిస్తున్న ఆ నలుగురు ట్రస్ట్ సభ్యులు అభినందనీయులన్నారు. యువత ముందుకు వచ్చి రక్తదానం చేసి ఆదర్శంగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సానా ఈశ్వరరావు, టింక తేజేశ్వరరావు, రాజు, ఢిల్లీ రావు, టి భాగ్యరెడ్డి, శివారెడ్డి, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

పుల్వామా అమరులకు ఘనంగా నివాళి



నివాళులర్పిస్తున్న తైక్వాండో క్రీడాకారులు

టెక్కలి రూరల్: పుల్వామా ఘటనలో అమరులైన సీఆర్పీఎఫ్ జవానులకు టెక్కలి తైక్వాండో క్రీడాకారులు బుధవారం ఘనంగా నివాళులర్పించారు. ఐదేళ్ల క్రితం ఇదే రోజున జరిగిన ఉగ్రదాడిలో పలువురు జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. అప్పటి నుంచి ఫిబ్రవరి 14వ తేదీని బ్లాక్ డేగా జరుపుకుంటున్నారు. బుధవారం సాయంత్రం ఈ కార్యక్రమాన్ని స్థానిక ఇందిరాగాంధీ జంక్షన్ వద్ద తైక్వాండో క్రీడాకారులు నిర్వహించి మౌనం పాటించారు. తైక్వాండో శిక్షకులు నర్సిపురం శేఖర్, సీనియర్ క్రీడాకారిణి బి.గేయామృత, తాన్వీ, పి.అక్ష పాల్గొన్నారు.


ఘనంగా జ్ఞాన సరస్వతి మందిర ప్రతిష్ట



జ్ఞాన సరస్వతిని దర్శించుకుంటున్న భక్తులు

నందిగాం: స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో 2004–05 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన జ్ఞానసరస్వతి మందిరాన్ని ప్రధానోపాధ్యాయుడు యర్నాగుల హరిబాబు అధ్యక్షతన బుధవారం ప్రతిష్ఠించారు. సరస్వతీదేవి విగ్రహాన్ని ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, నాయకులు అంబోడి విష్ణు, చిన్ని జోగారావు, ఈగల లక్ష్మణరావు, శంకర్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం చేశారు.

నాగుపాము కలకలం



బుసలు కొడుతున్న నాగుపాము

కాశీబుగ్గ : పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ 17వ వార్డు రోటరీనగర్‌లో నాగుపాము కలకలం రేపింది. బుధవారం ఉదయం జనావాసాల్లోకి రావడంతో మహిళలు పరుగులు పెట్టారు. అనంతరం ఫారెస్టు అధికారులకు సమాచారం అందించారు. కొద్దిసేపటికే మాయం కావడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

ఆర్టీసీ ఉద్యోగులకు కంటి పరీక్షలు

కాశీబుగ్గ: రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ఏపీఎస్‌ఆర్టీసీ పలాస డిపోలో ఉద్యోగులకు ఉచితంగా కంటి పరీక్షలను బుధవారం చేశారు. డిపో మేనేజర్ రోణంకి సీతారామనాయుడు, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ వి.వెంకటరావు ఆధ్వర్యంలో 43 మంది డ్రైవర్లు, కండక్టర్లకు నేత్ర పరీక్షలు చేసి మందులు అందించారు. అసిస్టెంట్ మేనేజర్ సంతోష్‌కుమార్, సెక్యూరిటీ విభాగం అధికారి బడే సుందరరావు ఉన్నారు.

సరస్వతీ కటాక్ష సిద్ధిరస్తు..

సరస్వతీదేవి జన్మదినోత్సవాన్ని వసంత పంచమిగా బుధవారం భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలు, ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించారు. అమ్మవార్లను సరస్వతీదేవిగా అలంకరించారు. అధికమంది తమ పిల్లలతో అక్షరాభ్యాసాలు చేయించారు. సరస్వతీ కటాక్షం సిద్ధించాలని మొక్కుకున్నారు. విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందజేశారు. పలుచోట్ల సరస్వతీదేవి విగ్రహావిష్కరణలు జరిగాయి.



కంచిలి: బూరగాంలో సరస్వతీదేవికి నమస్కరిస్తున్న బడిలో చేరిన చిన్నారి



మందస: శ్రీరాజా శ్రీనివాస స్మారక జెడ్పీ ఉన్నత పాఠశాలలో సరస్వతీదేవికి పూజలు



కంచిలి: బూరగాం పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసంలో చిన్నారులు, తల్లిదండ్రులు



కాశీబుగ్గ: పలాస జ్ఞానసరస్వతి ఆలయంలో సామూహిక అక్షరాభ్యాసాలు



టెక్కలి: రోటరీనగర్ శాంతిసుధా మందిరంలో సామూహిక అక్షరాభ్యాసాల్లో చిన్నారులు



వజ్రపుకొత్తూరు రూరల్: దోకులపాడు పాఠశాలలో సరస్వతీదేవికి పూజలు చేస్తున్న చిన్నారులు



చినదోకులపాడు పాఠశాలలో చిన్నారులతో అక్షరాభ్యాసం చేయిస్తున్న ఉపాధ్యాయులు



సోంపేట:పాలవలస జెడ్పీ హైస్కూల్‌లో సరస్వతీదేవి విగ్రహావిష్కరణ



సోంపేట: మహర్షి విద్యానికేతన్ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసంలో చిన్నారులు



కవిటి: ఆర్.బెలగాంలో సరస్వతీదేవికి టెన్త్ విద్యార్థులు పూజలు



ఇచ్ఛాపురం: ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో సరస్వతీదేవికి పూజలు చేస్తున్న ఉపాధ్యాయులు

ప్రజల చెంతకే వైద్య సేవలు

ఇచ్ఛాపురం: పేద ప్రజలకు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల చెంతకే వైద్యసేవలు తీసుకొస్తున్నారన్నారని మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య అన్నారు. ఫకీర్‌పేట వార్డు సచివాలయం పరిధి బలరాంపేట ప్రాథమిక ఆరోగ్యకేంద్రం (యూపీ హెచ్‌సీ) ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. శిబిరానికి 422 మంది హాజరయ్యారు. వైద్యులు పరీక్షలు చేసి మందులు అందించారు. మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్, వార్డు కౌన్సిలర్ బచ్చు జగన్, స్థానిక



ఇచ్ఛాపురం: వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న భారతిదివ్య

వైఎస్సార్‌సీపీ నాయకులు గాంధీ, కాళ్ల మదన్, ధర్మతేజ, వైద్యులు ఎం.అఖిల్ మనోహర్, బి.శ్రీకన్య, సీహెచ్ ప్రమీల, కె.సాయిమనోజ్, ఆర్.శ్రీను ఉన్నారు.

పద్మనాభపురం సచివాలయంలో..

కాశీబుగ్గ: మున్సిపాలిటీ పరిధి 14, 15,16 వార్డులకు చెందిన పద్మనాభపురం సచివాలయంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ తేజ భరత్వాజ్, జనరల్ మెడిసిన్ డీకే లిఖిత్‌బాబు, ఆర్థో స్పెషలిస్ట్ ఎ.సాయికిరణ్, శ్యాంకుమార్, ఉంగ కిరణ్‌కుమార్ 450 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందించారు. 14వవార్డు కౌన్సిలర్, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు బెల్లాల శ్రీనివాసరావు, 15వవార్డు కౌన్సిలర్ బల్ల రేవతి, జేసీఎస్ కన్వీనర్ బళ్ల శ్రీనివాసరావు, అడ్మిన్ మద్దిల సుజాత, ఇందిరమ్మ, లావణ్య ఉన్నారు.

వంతెన ప్రారంభం రేపు

నందిగాం: మండలంలోని నారాయణపురం వంశధార కాలువ వద్ద రూ.1.90 కోట్లతో నిర్మించిన వంతెనను మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు శుక్రవారం ఉదయం ప్రారంభిస్తారని ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి తెలిపారు. అలాగే నందిగాంలో ఏర్పాటు చేసిన మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్‌తో మంత్రి ఆవిష్కరిస్తారని చెప్పారు. ఈ మేరకు మండలానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలతో బుధవారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. అదే రోజున వైఎస్సార్‌సీపీ శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్ జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, కేంద్ర మాజీ



మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీరామమూర్తి

మంత్రి కిల్లి కృపారాణి, టెక్కలి జెడ్పీటీసీ సభ్యురాలు దువ్వాడ వాణి తదితరులు పాల్గొంటారన్నారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు తమిరె ఫాల్గుణరావు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి జద్యాడ జయరాం, మాజీ ఎంపీపీ యర్ర చక్రవర్తి, మండల ప్రత్యేక ఆహ్వానితుడు చిన్ని జోగారావు, అంబోడి విష్ణు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో శ్రీహర్షిత్ ప్రతిభ



కవిటి: మండలంలోని రాజపురం జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి వరకు చదివిన జల్లు శ్రీహర్షిత్ జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో 99.92 పర్సంటైల్‌తో సత్తాచాటాడు. జల్లుపుట్టుగకు చెందిన సన్నకారు రైతు భాస్కరరావు కుమారుడు శ్రీహర్షిత్ రాజపురంలో తొమ్మిదో తరగతి వరకు చదివాడు. అనంతరం వేలివెన్నులో ఓ ప్రైవేట్ కాలేజీలో ఇంటర్ చదువుతున్నాడు.

రోడ్డు పనులు ప్రారంభం

ఇచ్ఛాపురం రూరల్: కొత్త శాసనాంలో జెడ్పీ నిధులు రూ.5 లక్షలతో నిర్మించనున్న సిమెంటు రోడ్డు పనులను ఎంపీపీ బోర పుష్ప బుధవారం ప్రారంభించారు. మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, సర్పంచ్ కారంగి త్రినాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి

టెక్కలి: ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని జేఏసీ నాయకులు కోరారు. ఈ మేరకు టెక్కలి పట్టణంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల వద్ద బుధవారం నిరసన తెలియజేశారు. జేఏసీ నాయకులు సంపతిరావు మోహన్‌రావు, జి.రత్నకుమార్, టి.శ్యామ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం అనంతరం తహసీల్దారు కార్యాలయానికి వెళ్లి అధికారులకు వినతిపత్రం అందజేశారు. మరో రెండు రోజులు నిరసన కొనసాగిస్తామన్నారు.

పలాస: రాష్ట్ర ఏపీజేఏసీ పిలుపు మేరకు ఉద్యమ కార్యాచరణలో భాగంగా పలాస ఎంపీడీవో, సచివాలయం, ఎంఈవో, సీటీవో, ఎస్టీవో తదితర ప్రభుత్వ కార్యాలయాల వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి ఉద్యోగులు నిరసన తెలియజేశారు. డిప్యూటీ తహ



పలాస: డీటీకి వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగులు

సీల్దార్ లక్ష్మీనారాయణకు వినతిపత్రం అందజేశారు. ఎన్‌జీవో అసోసియేషన్ అధ్యక్షుడు గోపాల్, ఉపాధ్యక్షుడు పి.శ్రీనివాసరావు, కోశాధికారి ఉపేంద్ర, సహాయ కార్యదర్శి శంకరపాత్రో పాల్గొన్నారు.

గ్రామ జలసంఘాలు ఏర్పాటు

ఇచ్ఛాపురం రూరల్: నెలాఖరులోగా జల్ జీవన్ మిషన్ గ్రామ సంఘాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని ఆర్‌డబ్ల్యూస్ డీఈ పీఎల్‌ఎస్ ప్రసాద్ అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులతో గ్రామ జలసంఘాల ఏర్పాటుపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా స్వయం సహాయక సంఘాలకు చెందిన తొమ్మిది మంది మహిళలతో పాటు ఇంజినీరింగ్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శి సంఘంలో ఉండాలని అన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ విష్ణుమూర్తి, వెలుగు ఏపీఎం ననపల ప్రసాదరావు ఉన్నారు.

గ్రూప్–2 పరీక్ష కేంద్రాల పరిశీలన

కోటబొమ్మాళి: ఈనెల 25వ తేదీన జరగనున్న గ్రూప్–2 పరీక్షల నిర్వహణ కోసం కోటబొమ్మాళిలో ఏర్పాటు చేసిన ఐదు కేంద్రాలను ఎంపీడీవో వై.పద్మజ, ఎంఈవో–1 ఎస్.అప్పలరాజు బుధవారం పరిశీలించారు. హైస్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, విక్టరీ, వంశధార జూనియర్ కళాశాలలు, వంశధార బీఈడీ కళాశాలను కేంద్రాలుగా ప్రభుత్వం ప్రకటించిందన్నారు. అభ్యర్థులకు ఇబ్బందిలేకుండా ఫర్నీచర్, మంచినీరు, మరుగుదొడ్లు వంటి ఏర్పాట్లు పక్కాగా చేస్తున్నట్లు పేర్కొన్నారు. హెచ్ఎం డి.గోవిందరావు ఉన్నారు.

తహసీల్దార్ కుటుంబానికి పరామర్శ

నందిగాం: ఇటీవల విశాఖపట్నంలో హత్యకు గురైన తహసీల్దార్ సనపల రమణయ్య కుటుంబ సభ్యులను రాష్ట్ర రెవెన్యూ సర్వీసు సంఘ అధ్యక్షుడు, ఏపీ జేఏసీ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు బుధవారం నందిగాంలో పరామర్శించారు. ఈ సందర్భంగా రమణయ్య చిత్రపటానికి నివాళులు అర్పించి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రమణయ్య కుటుంబసభ్యులకు రెవెన్యూ సర్వీసుల సంఘం అండగా ఉంటుందన్నారు. హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ అసోసియేషన్ శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాల తరపున రెండు లక్షల రూపాయలను రమణయ్య భార్యకు అందజే



రమణయ్య కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న వెంకటేశ్వర్లు

శారు. విశాఖ జిల్లా అధ్యక్షుడు త్రినాథ్, శ్రీకాకుళం జిల్లా ప్రెసిడెంట్ పి.శ్రీనివాసరావు, శ్రీకాకుళం, పలాస డివిజన్ అధ్యక్షులు సనపల కిరణ్‌కుమార్, రెయ్యి రామారావు, దువ్వాడ అమర్‌నాథ్, గౌరీ శంకర బెండి గిరి, గోపి ఉన్నారు.

ముగిసిన గ్రిగ్స్ పోటీలు

- బాలుర విభాగంలో ఆల్‌రౌండర్‌గా పెద్దసీది, బాలికల విభాగంలో కదుము

టెక్కలి: టెక్కలిలో ఈ నెల 12వ తేదీ నుంచి నిర్వహిస్తున్న గ్రిగ్స్ పోటీలు బుధవారంతో ముగిశాయి. టెక్కలి, పాతపట్నం నియోజకవర్గాల పరిధిలోని పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బాలుర విభాగంలో పాతపట్నం మండలం పెద్దసీది, బాలికల విభాగంలో కొత్తూరు మండలం కదుము జిల్లా పరిషత్ హైస్కూళ్లు ఆల్‌రౌండ్ చాంపియన్‌గా నిలిచాయి. కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్, బాల్ బ్యాడ్మింటన్, టెన్నికాయిట్ క్రీడలతో పాటు అథ్లెటిక్ విభాగంలో లాంగ్‌జంప్,



లాంగ్‌జంప్ వేస్తున్న విద్యార్థిని

రన్నింగ్, షాట్‌పుట్ తదితర క్రీడలు నిర్వహించారు. టెక్కలి జోన్ వ్యాయామ విభాగం పీడీలు బి.నారాయణరావు, శేఖర్‌బాబు, జనార్దనరావు, శ్రీనివాస్, రామిరెడ్డి, రమేష్, ప్రకాశ్, జగ్గమ్మ, సూర్యకాంతం, ఆదిశేషు, ఢిల్లేశ్వరి, రీతుసోనా, రాజా తదితరులు పర్యవేక్షణ చేశారు.

పిల్లలపై తల్లిదండ్రులు శ్రద్ధ చూపించాలి

ఇచ్ఛాపురం రూరల్: పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని డొంకూరు ఉన్నత పాఠశాల తెలుగు భాషోపాధ్యాయుడు జి.శంకరరెడ్డి అన్నారు. ఇన్‌చార్జి హెచ్‌ఎం ఎం.స్వాతి ఆధ్వర్యంలో బుధవారం రాత్రి ఉపాధ్యాయులు పదో తరగతి చదువుతున్న విద్యార్థుల ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడారు. ఉపాధ్యాయులు యల్.గోవిందరావు, సి.నూకయ్య, ఎస్.వెంకటేశ్వరరావు ఉన్నారు.

రక్షిత నీటి పథకం ప్రారంభం

కంచిలి: అన్ని గ్రామాల్లో తాగునీటి సౌకర్యానికి అధిక ప్రాధాన్యమిస్తున్నట్లు ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి అన్నారు. అంపురం పంచాయతీ పరిధి గ్రామ కూడలిలో 15వ ఆర్థిక సంఘం పంచాయతీ నిధులు రూ. రెండు లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామీణ మంచినీటి



తాగునీటి పథకాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

పథకం యూనిట్‌ను బుధవారం ప్రారంభించారు. స్థానిక నేతలు మద్ది అప్పారావు, ఆదినారాయణ, నీలయ్య, మోహనరావు పాల్గొన్నారు.

త్వరితగతిన పెండింగ్ బిల్లులు చెల్లింపు

- ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

టెక్కలి: మండల పరిషత్ నిధుల నుంచి చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి పెండింగ్ బిల్లులు త్వరితగతిన అందజేయాలని ఎమ్మెల్సీ, నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి దువ్వాడ శ్రీనివాస్ అధికారులకు సూచించారు. మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులపై సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులతో బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల నేపథ్యంలో ఏ పంచాయతీకి వెళ్లినా అభివృద్ధి పనులు జరగలేదంటూ ప్రజల నుంచి విమర్శలు లేకుండా చూడాలన్నారు. అంతేకాకుండా సుమారు పది కోట్ల రూపాయల మేరకు మండల పరిషత్ నిధులు నుంచి చేపట్టిన అభివృద్ధి పనుల్లో సమాన ప్రాతిపదికను మరోసారి



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శ్రీనివాస్

పరిశీలించుకోవాలన్నారు. ఎక్కడా ఆటంకం లేకుండా అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని, వాటికి సంబంధించి బిల్లుల మంజూరు విషయంలో నిర్లక్ష్యం చేయవద్దని శ్రీనివాస్ అన్నారు. సమీక్షలో సర్పంచ్ గొండేల సుజాత, వైస్ ఎంపీపీలు పి.రమేష్, ఎం.కిశోర్, పీఏసీఎస్ చైర్‌పర్సన్ సత్తారు సత్యం, మండల ఇంజినీరింగ్ అధికారి ఎస్.ఎల్.నాయుడు పాల్గొన్నారు.

సాగునీటి కల్పనకు పెద్దపీట

- మాజీ ఎమ్మెల్యే సాయిరాజ్

సోంపేట: వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సాగునీటి కల్పనకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారని మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ అన్నారు. మండలంలోని ఎన్.హెచ్–16 మహేంద్రతనయ నది బ్రిడ్జి నుంచి పాలవలస వరకు డీఎంఎఫ్ నిధులు రూ. 24.5 లక్షల అంచనా వ్యయంతో మంజూరైన బారువ–గ్రోయిన్ పనులకు సాయిరాజ్ బుధవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నిమ్మన దాస్, వైస్ ఎంపీపీ గుర్రాల శ్రీను, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు సిలగాన భాస్కరరావు, మండల జేసీఎస్ కన్వీనర్



గ్రోయిన్ పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న సాయిరాజ్ తదితరులు

బుద్దాన శ్రీక్రిష్ణ, బారువ మేజర్ పంచాయతీ సర్పంచ్ ఎర్ర రజని, అమర లోకనాథం, ఎంపీటీసీ సభ్యులు తామాడ పద్మావతి, మద్ది సునీత పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం



స్వామికి పూజలు చేస్తున్న సాయిరాజ్

కవిటి: ఆర్.భైరిపురంలోని సీతారామస్వామి ఆలయ 25వ వార్షికోత్సవం బుధవారం వైభవంగా జరిగింది. మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ పెద్ద లు సాయిరాజ్‌ను సత్కరించారు. ఉత్సవాల్లో భాగంగా వేకువజామున సుప్రభాత సేవ, నిత్యదర్శనాలు, సత్యన్నారాయణస్వామి వ్ర తం, ఏకాహం భజనకాలక్షేపం, హరేరామహరే కృష్ణ నామయజ్ఞజపం నిర్వహించారు. మధ్యా హ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. సీతారామస్వామి వారిని ఎమ్మెల్సీ నర్తు రామారావు, చామంతి దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.



పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ రామారావు దంపతులు

చింతామణి ఆలయ సింహద్వారం ప్రతిష్ట

కవిటి: ఉద్దానం ప్రజల ఆరాధ్యదైవం.. కవిటిలో వెలసిన చింతామణి అమ్మవారి ఆలయంలో ఉత్తర దిక్కులో సింహద్వారాన్ని నిర్మించేందుకు దాతలు విరాళాలు ఇవ్వడం అభినందనీయమని కమిటీ సభ్యులు అన్నారు. సింహద్వారా ప్రతిష్ఠ మహోత్సవం బల్లెడ ప్రభాకర్‌రావు, ఉమ దంపతులచే బుధవారం వైభవంగా నిర్వహించారు. హైదరాబాద్‌లో పనిచేస్తున్న సాఫ్ట్‌వేర్ ఇంజినీర్, ప్రగడపుట్టుగకు చెందిన బల్లెడ రవీంద్ర, అజిత, అరవింద్, సంగీత దంపతులు సింహద్వారం నిర్మాణానికి రూ.5 లక్షలు వితరణగా అందించారు. విశేష పూజలు, అన్నప్రసాద వితరణలో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆరంగి మధు, పాండవ శేఖర్, బెందాళం బాలభాస్కరరావు, బి.శ్రీనివాసరావు ఉన్నారు.



అమ్మవారి సింహద్వార ప్రతిష్టలో భక్తులు

విప్లవ ధీర వనిత జయమ్మ

పలాస : శ్రీకాకుళం జిల్లా గిరిజన సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొని అమరులైన విప్లవ ధీర వనిత పోతనపల్లి జయమ్మ అని సి.పి.ఐ.ఎం.ఎల్ న్యూడెమొక్రసీ జిల్లా నాయకుడు గొరకల బాలకృష్ణ చెప్పారు. జిల్లా వ్యాప్తంగా ఈ నెల 18 నుంచి 24 వరకు స్మారక దినాలుగా పాటించాలని ఆయన కోరారు. ఈ మేరకు పలాస మండలం బొడ్డపాడు అమరవీరుల స్మారక మందిరం వద్ద వాల్‌పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

మండపం నిర్మాణానికి శంకుస్థాపన

కంచిలి: చిన్నకొజ్జిరియా పంచాయతీ పరిధి చంద్రుపుట్టుగ గ్రామ శ్మశాన వాటికలో 15వ ఆర్థిక సంఘం మండల పరిషత్ నిధులు రూ. నాలుగు లక్షలతో వ్యయంతో నిర్మించతలపెట్టిన మండపం నిర్మాణ పనులకు ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. స్థానిక సర్పంచ్ గొనప సీతారాం, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లద్దు కేశవపాత్రో ఉన్నారు.